నిజం మా నైజం...!

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

RNI NO:TELTEL/2022/81794

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామక్రిష్ణ సంపుటి: 3 సంచిక: 191 మంగళవారం, 04 నవంబర్, 2024 పేజీలు - 4 వెల : 3/-







## భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గ మండల అధ్యక్షుల సమావేశం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రాథమిక సభ్యత్వం పూర్తిచేసి క్రియాశీల సభ్యుల నియామకం కోసం గాను సమాయత్తం అవుతుంది. ఇందులో భాగంగా ఈరోజు నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులతో గోదావరిఖని ప్రైవేట్ హెూటల్లో సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశానికి రామగుండం అసెంబ్లీ కాంటెస్టెడ్ అభ్యర్థి కందుల సంధ్యారాణి అధ్యక్షత వహించగా బిజెపిపార్టీ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ సహాయ అధికారి క్యాతం వెంకటరమణ రామగుండం నియోజకవర్గ సహయోజఖ్ గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, పార్టీ సంస్థ గత ఎన్నికల విధి విధానాలపై తెలియజేయడం జరిగింది. వంద మంది సాధారణ సభ్యులను చేర్పించినవారు క్రియాశీల సభ్యులుగా ఎంపిక కాపాడతారని. పోలింగ్ బూత్ వారిగా ఎన్నికల నిర్వహించుటకు గాను ఆ పోలింగ్ బూత్ లో కనీసం యాబయ్ మంది సభ్యులు పార్టీలో సభ్యులై ఉండాలని తెలియజేయడం జరిగింది. పోలింగ్ బూత్ ఎన్నికల అనంతరం క్రియాశీల సభ్యులతో మండల పార్టీని ఎన్నుకోవడం జరుగుతుంది అని తదనంతరం జిల్లా పార్టీ కమిటీని ఎన్నుకుంటారని సంస్థ గత ఎన్నికల రిటర్నింగ్ సహాయ అధికారి క్యాతం వెంకటరమణ తెలియజేశారు. సమావేశంలో వంద మంది సభ్యులను చేర్పించి క్రియాశీల సభ్యత్వం కోసం గుండెబోయిన భూమయ్య, గోపగాని నవీన్ గౌడ్ దరఖాస్తులు సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోడూరు రమేష్, బాణాల స్వామి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపెల్లి జిల్లాలో భారతీయ జనతా పార్టీ యాబెయ్ వేల సభ్యత్వాన్ని పూర్తి

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లాలో యాబయ్ వేల సభ్యత్వాన్ని పూర్తి చేసుకోవడం జరిగింది. సాధారణ సభ్యత్వం గడువు ముగియనుండడంతో వంద మందినిసాధారణ సభ్యులుగా పార్టీలో చేర్పించిన నాయకులు క్రియాశీల సభ్యత్వం కోసం గాను ఈరోజు పెద్దపల్లి జిల్లా బిజెపి పార్టీ ఎన్నికల రిటర్నింగ్ సహాయ అధికారిగా నియమింపబడిన క్యాతం వెంకటరమణ గారికి క్రియశీల సభ్యత్వం కొరకు ఎన్టీటీ పీసీ నాయకులు మిట్టపల్లి సతీష్, తోట కుమారస్వామి, సిలివేరి అంజి, చిరంజీవి,మంద శ్రీనివాస్ పల్లికొండ నర్సింగ్, గోశిక రమేష్ తదితరులు దరఖాస్తు అందజేశారు.



## సంగారెడ్డి నుండి అరుణాచల క్షేత్రానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం.-ౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచల క్షేత్రానికి ప్రత్యేక బస్సుల ఏర్పాటు చేసినట్లు ఆర్టిసి సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్ సోమవారం తెలిపారు. 13వ తేదీ సాయంత్రం 6 గంటలకు సంగారెడ్డి నుంచి బయలుదేరి పట్నంలో తేదీ రాత్రి 8 గంటలకు అరుణాచలం చేరుకుంటుందని పేర్కొన్నారు. టికెట్ బుకింగ్ కోసం ఆర్టీసీ రిజర్వేషన్ కేంద్రాల్లో సంప్రదించాలని సూచించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా ఇలాంటి సదుపాయాలు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అరుణాచల క్షేత్రానికి పోవాలంటే తగిన వసతులు తమిళనాడులోని ఉన్నటువంటి అరుణాచలానికి వెళ్లడం అంటే చార్జీలు ఎక్కువ కావడం మరియు అలాగే కార్లు కట్టుకొని పోవడం ఇబ్బంది అవుతుందని బస్సులను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.

## ప్రతి ఒక్క విద్యార్థులు కర్రసాము ను నేర్చుకోవాలి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లాలో ప్రతి ఒక్కరూ కర్ర సాము నేర్చుకోవాలని ఫౌండేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వినోద్ మాస్టర్ అన్నారు. సంగారెడ్డిలో కర్ర సామశిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ సంగారెడ్డిలో మొదటిసారిగా కర్ర సామ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వేద సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకులు రమేష్ ఆధ్వర్యంలో కర్రసములు నేర్పించారు. కర్ర సామ్ అనేది ఒక విద్య అంటే ఆరోగ్యానికి గాని తన ఆత్మస్థైర్యాన్ని గాని తన బలహీనతకు బలాన్ని ఇచ్చే ఒక కర్ర సాము అని ఆయన తెలిపారు. కర్ర సాము నేర్చిన ప్రతి ఒక్కరూ ధైర్యానికి సాసానికి ముందుగా ఉంటారని ఆయన తెలిపారు. తనకు తానుగా ధైర్యం తెచ్చుకొని నేర్చుకోవాలని ఆలోచన వారికి ఉండాలని ఆయన తెలిపారు విద్యార్థులందరూ నేర్చుకుని వారి యొక్క ధైర్య సాహసాలను విశ్వాసాన్ని పెంచుకోవాలని ఆయన తెలిపారు.



## సంగారెడ్డి జిల్లా మాజీ సర్పంచ్లను అరెస్టును ఖండించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం. చలో హైదరాబాదుకు చదువుతున్న మాజీ సర్పంచ్లను అరెస్టు చేయడం సరికాదని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సోమవారం తెలిపారు. పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరుతూ పోరబాట పట్టిన మాజీ సర్పంచులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల కోసం సేవ చేసినటువంటి సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా ఆపేసి వారిని అడ్డుకోవడం సరికాదని ఆయన తెలిపారు. అప్పులు తెచ్చి నిధులను వివిధ పాఠశాలలు గాని రోడ్లు గాని పెండింగ్లో ఉన్నటువంటి పనులు అన్నిటిని చేసినటువంటి మాజీ సర్పంచులను బిల్లుడు ఇవ్వమంటే సరికాదని సీఎం చెప్పడం సరికాదని ఆయన తెలిపారు. ఏది ఏమైనా సర్పంచ్లు పనిచేసిన దానికి వారికి బిల్లులు తప్పకుండా ఇవ్వాలని పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరుతూ ఆయన తెలిపారు. పెండింగ్ బిళ్ళ కోసం పోరుబాట పట్టిన మాజీ సర్పంచ్లకు అర్యస్సు చేయడానికి ఖండిస్తున్నట్లు అరెస్టును ఆ ప్రజాసంఘంగా తెలిపారు. దమ్ము ధైర్యం ఉంటే పనులను ఇచ్చి పనులు చేపించి పనులకు బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కుల గణన గోడపత్రిక విడుదల




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో వీరసేవ లింగయ్య లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కులగన గోడపత్రికను జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, కులగననా సర్వేలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ అని నమోదు చేయించుకోవాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి విలేజ్లో ఈ యొక్క కుల గణన వీర లింగాయత్ బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. ఇలాంటి తప్పులు పోయినా సరిదిద్దుకునే అవకాశం మళ్లీ రాదని తప్పులు లేకుండా కులగణన సర్వేలో వీరశైవ లింగాయతులు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ధనుంజయ, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, సమాజం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల మహాదర్నాను విజయంవంతం చేయండి

**బి ఆర్ టి యూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్**



మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5వ తేది నగరంలోని ఇందిరా పార్కు వద్ద చేయనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని బి ఆర్ టి యూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ పులునిచ్చారు. ఈ సందర్భంగా సంబు ప్రభాకర్ ఆటో కార్మికుల భవిష్యత్ కోసం పలు డిమాండ్లను నెరవేర్చాలని తెలిపారు. ఆటో మోటర్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు చేయాలని, ఆటో మెయిన్ టెనెన్స్ కోసం సంవత్సరానికి 12వేల రూపాయలు ఇవ్వాలని. ఓలా, ఉబర్, ర్యాపిడో లాంటి అక్రమంగా నడుస్తున్న టూ విల్లర్ బైక్ లను నిషేధించి ప్రభుత్వమే ఓ యాప్ యతారు చేసి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## సంగారెడ్డి జిల్లా కంది అకాల వర్షాలకు ధాన్యం తడిచిపోకుండా చూడాలి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లాలో అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసిపోకుండా కార్పెట్లను కవర్లను అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా కంది మండలం ఆరుల గ్రామంలోని వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఆమె మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని రైతులు తెచ్చేలా అధికారులు చూడాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు వచ్చినప్పుడు రైతులకు టాపర్లు గానీ అందుబాటులో ఉన్నటువంటి వారి ధాన్యం మీద కప్పి కాగితాలు గాని ఇవ్వాలని ఆమె సూచించారు. వారి ధాన్యం కలిసిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామంలోని కొనుగోలు కేంద్రం వారిదే ఉంటుందని ఆమె సూచించారు. జిల్లాలో ప్రతి వారి ధాన్యాన్ని కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉంటుందని ఆమె తెలిపారు. ఎవరికి ఏమి ఇబ్బందులు ఉన్నా జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో నమోదు చేయాలని ఆమె తెలిపారు.

## "సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మరిధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి..

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో వరి కొనుగోలు కేంద్రాన్ని డిజిఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతుల పండించిన ప్రతి గింజలు కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. సన్నరకం వరి ధాన్యానికి సబ్సిడీ రూపంలో 500 రూపాయలు ఇస్తామని ఆమె తెలిపారు. ప్రతిసారి లాగానే ఈసారి కూడా మరి ధాన్యాన్ని సేకరించి ప్రతి రైతు నుంచి ప్రతి రైతు దగ్గర ఏం లేకుండా కొనుగోలు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన అభిషేకర్



అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్: 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో అమీన్ పూర్ మండలంలోని ఐలాపూర్ తండాకు చెందిన పారిశ్రామికవేత్త శ్రీను నాయక్ కుమారుడు పాతులోత్ అభిషేకర్ ఫెడరేషన్ అండర్ 17 విభాగంలో ఎంపికయ్యారు. క్రీడాకారుడు అభిషేకర్ ఎంపికపై సెలక్షన్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, పవన్ చౌహన్ సోమవారం ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# అన్యాయం జరిగిన మహిళ కార్మికురాలికి నష్టపరిహారం ఇప్పించిన

## -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...




కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు కూకట్ పల్లి నియోజకవర్గం లో బాలానగర్ ఇండస్ట్రీ ఏరియా మాధవి నగర్ లోనీ''పావి ప్రెస్ టూల్స్ వర్క్ షాప్'' లో కార్మికురాలు రూప గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... పని చేస్తుండగా కార్మికురాలు రూప కు మధ్యలో రెండు వేలు పూర్తిగా కట్ కావడంతో వర్క్ షాప్ యజమాన్యం హాస్పిటల్ కి తీసుకెళ్లి వైద్యం చేయించారు... ఆ తర్వాత కార్మికురాలు కి నష్ట పరిహారం అవి ఏవి ఇవ్వకుండా వర్క్ షాప్ యజమాన్యం నిర్లక్ష్యం చేస్తూ పంపించేవారు, ఎవరికి చెప్పినా ఎవరు ఏమి చేయరు అని కార్మికురాలని నిర్లక్ష్యం చేస్తూ మాట్లాడేవారు...రూప అనే కార్మికురాలికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి కార్మికురాలు రూప కు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "పవి ప్రెస్ టూల్స్ వర్క్ షాప్" దగ్గరికి వెళ్లి యజమాన్యంతో మాట్లాడి కార్మికురాలికి రావలసిన నష్ట పరిహారం గురించి పలుమార్లు చర్చించి, కార్మికురాలు రూప కు నష్ట పరిహారం, 60,000/- రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికురాలు రూప మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరపున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# సెన్సార్లపై అవగాహన ఏర్పరచుకోవాలి

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన డాక్టర్ ఏజీ కృష్ణకాంత్





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో సెన్సార్లు పోషించే కీలక పాత్రపై విద్యార్థులు అవగాహన ఏర్పరచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఏఎంఎస్ సెమీకండక్టర్స్-లో అనలాగ్ మిక్స్-డ్-సిగ్నల్ పరిశోధన-అభివృద్ధి డైరెక్టర్ డాక్టర్ ఏ.జీ.కృష్ణకాంత్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఇంటిగ్రేటెడ్ సీఎంవోస్, సెన్సార్ ఇంటర్-ఫేస్ సర్క్యూట్లు' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు ఖచ్చితమైన సెన్సార్ ఇంటర్-ఫేస్-ల కోసం డిజైన్ ట్రేడ్-ఆఫ్లు, సమర్థవంతమైన సెన్సార్ సర్క్యూట్-లను రూపొందించడానికి లోతైన పరిశోధనలు అవసరమని డాక్టర్ కృష్ణకాంత్ చెప్పారు. పారిశ్రామిక విప్లవం 4.0లో సెన్సార్లు కీలక భూమిక పోషిస్తున్నాయని, కృత్రిమ మేథ, మెషిన్ లెర్నింగ్ రంగం ఈ సెన్సార్ల ద్వారా రూపొందించిన డేటాపై ప్రాథమికంగా ఆధారపడుతుందని ఆయన నొక్కి చెప్పారు. అనలాగ్ సిగ్నల్స్ ద్వారా ఎదురయ్యే సవాళ్లను పరిష్కరిస్తూ, ఈ సిగ్నల్-లను, వాటి సమగ్రతను కాపాడుకోవడానికి వెంటనే డిజిటల్ ఫార్మాట్-లలోకి మార్చడం అత్యావశ్యకమని కృష్ణకాంత్ స్పష్టీకరించారు. ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ ఏదీ సంపూర్ణంగా ఉండదని, వాటి వైవిధ్యాలపై లోతైన అవగాహన కల్పించారు. వివిధ నెట్-వర్క్ ప్రక్రియలలో సర్క్యూట్ పటిష్టతను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈఈసీఈ అధ్యాపకుడు డాక్టర్ ఎం.ప్రశాంతరెడ్డి సమన్వయం చేశారు. తొలుత, అతిథిని విద్యార్థులకు పరిచయం చేసి, ఉపన్యాసానంతరం ప్రశ్నలకు అడగమని విద్యార్థులను ప్రోత్సహించారు.

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా కార్తీకమాస అభిషేకాలు

- మహా శివునికి ప్రీతికమైన మాసమే ఈ కార్తీక మాసం
- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి



గజ్వేల్,వాస్తవ తెలంగాణ న్యూస్: శివునికి ఇష్టమైన మాసం కార్తీక మాసం. కార్తీకమాసం సోమవారం సందర్భంగా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద మహాశివునికి రామకోటి రామరాజు దంపతులు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భజనలతో భగవంతుణ్ణి వేడుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ కార్తీక మాసానికి సమానమైన మాసం మరొకటి లేదన్నారు. ప్రతిరోజు ఓ పర్వదినమే. శివాలయాల్లో, వైష్ణవ దేవాలయాల్లో సంధ్యా సమయాల్లో దీపం పెట్టి పూజిస్తే సకల శుభాలు కలుగుతాయన్నారు. రామకోటి సంస్థ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు ప్రతి నిత్యం కార్తీక అభిషేకాలు జరుగుతాయన్నారు.

# ప్రజావాణికి 46 ఫిర్యాదులు స్వీకరణ



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 46 ఫిర్యాదులు వచ్చాయని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. జిల్లాలోని వేద ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి నేరుగా వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజల సమస్యలు తెలుసుకున్న ఆయన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పెండింగ్లో ఉన్నటువంటి ప్రజావాణి ఫిర్యాదులను కూడా 15 లోకి తీసుకొని వాటిని పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రతి వారం ఇచ్చినటువంటి ప్రజావాణి ఫిర్యాదులను ఏ వారం ఆ వారం పూర్తి చేయాలని ఆయన తెలిపారు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని డైరెక్టా విలేజ్ లకు వెళ్లి ప్రజల నుంచి స్వీకరించాలని ఆయన తెలిపారు.

# సినిమాకి వెళ్లి వచ్చేలోగా ఇల్లు గుల్ల

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని ఓ ఇంట్లో దొంగలు పడ్డారు. బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధి లైఫ్ స్టైల్ డ్రీమ్ హెూమ్స్ కాలనీలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ నందారపు శరత్ కుటుంబంతో కలిసి సరదాగా సినిమాకు వెళ్ళాడు. సినిమాకు వెళ్లి వచ్చేలోగా ఇంట్లోని 25 తులాల బంగారం ఆభరణాలు, పది తులాల వెండి ఆభరణాలు, రూ. 5వేల నగదు, మూడు ఖరీదైన వాచ్లను ఎత్తుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేపట్టారు.



# బాధిత కుటుంబానికి నీలం మధు ప్రగాఢ సానుభూతి

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు మల్లేష్ తండ్రి యాదయ్య మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎన్. ఎం. ఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు బాధిత కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. యాదయ్య పార్థివదేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# ఘనంగా మూసాపేట్ లో సదర్ సమ్మేళనం

కూకట్ పల్లీ నవంబర్ 04 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ సర్కిల్ మూసాపేట్ అవంతి నగర్ ఈస్ట్ కాలనీలో దీపావళి పండుగ అనంతరం తెలంగాణలోని యాదవ సోదరులు ఘనంగా నిర్వహించే సదర్ సమ్మేళనంలో శశి యాదవ్ ఆహ్వానం మేరకు సదర్ సమ్మేళనానికి ముఖ్యతిధిగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గన్నారు, అవంతి నగర్ యాదవ సోదరులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు కీ ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు,దున్నపోతుల విన్యాసాలను విక్షించిన అనంతరం వారు మాట్లాడుతూ పశుసంపాదతో పాటు వాటి సంరక్షణకై యాదవ సోదరులు ఎంతో కష్టపాడుతారని, ఈ సదర్ సంబరాలతో ప్రపంచవ్యాప్తంగా మన తెలంగాణ పాడిపశువులకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలియజేస్తూ సదర్ నిర్వాహకులను అభినందించారు, ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ ఆద్యక్షుడు పిట్ల మనోహర్, రామ్ మోహన్,దుర్గ ప్రసాద్ రావు, చందు,స్థానిక బీజేపీ నాయకులు, యాదవ సోదరులు తదితరులు పాల్గున్నారు.



# కమిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్

కూకట్ పల్లీ నవంబర్ 04(వాస్తవ తెలంగాణ ) కూకట్ సర్కిల్ / శేర్లింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ మహాత్మా గాంధీ నగర్ లో యాభై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించరు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమిటీ హాల్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాల్ కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాండుగౌడ్, ప్రదీప్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా,, వెంకట్ యాదవ్, ఇంద్రసేన రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పోశెట్టిగౌడ్, పద్మయ్య, గణేష్, సతీష్, నాగరాజు, ప్రేమ్ చంద్, సతీష్ గౌడ్, రాజు, సుమిత, ఏఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాకలో మెరిసిన లైబ్రరీ విద్యార్థులు




దుబ్బాక,వాస్తవ తెలంగాణ న్యూస్: సిద్దిపేట జిల్లా దుబ్బాక లైబ్రరీ లో మొన్న జరిగిన డీఎస్సీ ఉద్యోగాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ విభాగంలో భాగంలో స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ మరియు ఎస్ జి టి పోస్ట్ సాధించిన ఆస అనిల్ కుమార్ కి సన్మానించిన లైబ్రరియన్ సార్ రాజ్ అదే విధంగా సిద్దిపేట జిల్లాలో మ్యాథమెటిక్స్ విభాగంలో స్కూల్ అసిస్టెంట్ జాబ్ 3 వ ర్యాంకు సాధించిన తేలు రేణుక ని సన్మానించిన దుబ్బాక లైబ్రరీయన్ రాజు ఈ సందర్భంగా లైబ్రరీ విద్యార్థులు మాట్లాడుతూ దుబ్బాక లైబ్రరీలో అనునిత్యం లైబ్రరీ కోసం పాటుపడిన లైబ్రేరియన్ సార్ రాజు కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది అదేవిధంగా పాఠకులు మాట్లాడుతూ చాలా తక్కువ సమయంలో దగ్గరుండి లైబ్రరీ కోసము చొరవ తీసుకొని పాఠకులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల వసతులని చేపించడం జరిగిందని మేము ఈరోజు ఉద్యోగాలు సాధించడంలో లైబ్రరీ సార్ కృషి ఉంది అని పాఠకులు చెప్పడం జరిగింది చాలామంది పాఠకులు విద్యార్థులు దుబ్బాక లైబ్రరీని వినియోగించుకొని మరింత ఉన్నత శిఖరాలలో ఉండాలని పాఠకులు తమ అనుభవాలను పంచుకోవడం జరిగింది అదేవిధంగా మరికొందరు పాఠకులు మాట్లాడుతూ దుబ్బాక లైబ్రరీలో నాయకులు చొరవ తీసుకొని దుబ్బాక లో అన్ని అంగులతో నూతన భవనాన్ని సమకూర్చినట్లైతే ఇక్కడి ప్రజలు దూరం ప్రాంతం వెళ్లి చదువుకునే అవసరం ఉండదు అని పాఠకులు చెప్పడం జరిగింది అదేవిధంగా లైబ్రరీలో అన్ని రకాల బుక్స్ అందుబాటులో ఉన్నాయని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కీసరి స్వామీ రాజశేఖర్ నరేష్ స్వామి శ్రీకాంత్ భాష ఇట్టబోయిన ఆంజనేయులు మరియు శ్రావణి పాల్గొనడం జరిగింది

# కన్నుల పండగగ అయ్యప్ప స్వామి 18 వ మహా పడిపూజ



కూకట్ పల్లీ నవంబర్ 04(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్ కాలనీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ . మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ గురు స్వామి 18వ పడి అంగరంగ వైభవంగా నిర్వహించారు. హరికృష్ణ 18సార్లు క్రమం తప్పకుండా రామకృష్ణ గురు స్వామి చేతుల మీదుగా మాలధారణ చేసి 18వ సారీ మాలధారణ వేసుకొని కుటుంబ సమేతంగా అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన పూజారి యోగేశ్వర శర్మ కరకములతో మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. భజన కార్యక్రమం గర్లి రాజు గురు స్వామి ఆధ్వర్యంలో జరగగా సన్నిదాన స్వాములు రాహుల్ గురు స్వామి, క్రాంతి గద స్వామి, గురు చరణ్ కత్తి స్వామి, రాజు కన్నె స్వామి మరియు తీగుల పాండు గురు స్వాముల అందరూ కలిసి పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వాములు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తోటి పాత్రికేయ మిత్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి వారి పూజా, భజన కార్యక్రమాన్ని వీక్షించి, అనంతరం అల్పారాన్ని స్వీకరించి ఆ అయ్యప్ప స్వామి కృపాకటాక్షకాలకు పాత్రులైనారు.

# అధికారులు నిర్లక్ష్య వైఖరికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్ పల్లీ నవంబర్ 04(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కె.పి.హెచ్.బి కాలనీ ధనలక్ష్మి సెంటర్ నేతాజీ పార్కు అభివృద్ధి పనులు ఆగిపోయాయని పార్కులో పారిశుద్ధ్యం, ఎలక్ట్రిసిటీ, ఇంజనీరింగ్ పనులు పెండింగ్ లో ఉండడంవల్ల అభివృద్ధి పనులు ఆగిపోయాయని స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదులకు మేరకు మాజీ కార్పొరేటర్ బాబురావు తో కలిసి నేతాజీ పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా నేతాజీ పార్క్ నందు పనుల్లో అధికారులు జాప్యం చేయడం వల్లనే పనులు జరగడంలేదని ఎమ్మెల్యే అన్నారు. వాకింగ్ చేసుకునే వారికి అనుకూలంగా వాకింగ్ ట్రాక్ సరిగా లేదనీ , ఎలక్ట్రిసిటీ వల్ల పార్కులో సరైన లైటింగ్ లేకపోవడం, గత కొన్ని నెలలుగా పారిశుధ్య కార్మికులు ఎక్కడి చెత్తను అక్కడే ఉంచి నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని ఈ విధంగా అధికారులు నిర్లక్ష్య వైఖరికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులందరూ సమన్వయం చేసుకొని 15 రోజులలో పార్క్ లో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు నేతాజీ పార్క్ అందుబాటులో ఉండే విధంగా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు , కూకట్ పల్లి నియోజకవర్గం, కో ఆర్డినేటర్ సతీష్ ఆరోరా , ప్రభాకర్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



